క్లుప్తంగా

నీటి ఎద్దటి లేకుండా చూడాలి

జలుమూరు: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆయా పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ నాగమ్మ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ, గ్రామీణ నీటిసరఫరా, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో గ్రామ స్థాయి సిబ్బంది నీటి కొరతను అధిగమించాలన్నారు. కూడళ్లల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బోర్లు అడుగంటిన చోట టాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. ఎంపీడీఓ దామోదరరావు, పంచాయతీ విస్తరణ అధికారి ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



షాపులను జేసీబీతో తొలగిస్తున్న ఆర్అండ్బీ అధికారులు

నరసన్నపేట: పంచాయతీ పరిధిలోని కంబకాయ కూడలి వద్ద ఆర్అండ్బీ అధికారులు పోలీసు బందోబస్తుతో ఆక్రమణలను సోమవారం ఉదయం తొలగించారు. కంబకాయ కూడలి నుంచి ఫ్లైఓవరు వంతెన వరకు రోడ్డు విస్తరణలో భాగంగా జంక్షన్ వద్ద 26 అడుగుల విస్తీర్ణం మేర ఆక్రమణలు తొలగించారు. ఆర్అండ్బీ ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ కంబకాయ కూడలి నుంచి ఫ్లైఓవర్ వంతెన వరకూ రూ.12 లక్షలతో సీసీ రోడ్డు వేస్తామన్నారు. కంబకాయ జంక్షన్ వద్ద చాలా కాలంగా షాపులు వేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యాపారులు ఆందోళన నిర్వహించారు. పనులను అడ్డుకోవడానికి ప్రయత్నించారు.

భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ హోమం



మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్న భక్తులు

సారవకోట: మండలంలోని చిన్నకిట్టాలపాడు గ్రామంలో గల నీలమణి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చనలు చేశారు. అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిర్వాహకుడు యర్రాగుల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఒడిశా ఉత్కళ్ దినోత్సవం



దాస్, గజపతి, నీలకంఠదాస్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పాతపట్నం: స్థానిక దిగువ కంద్రవీధిలో గల మండ ల పరిషత్ ఒడియా ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం భీమ్ సేన్ పండా ఆధ్వర్యంలో సోమవారం ఒడిశా ఉత్కళ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు శ్రీధర్, తిరుమలరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఒడిశా రాష్ట్రం ఏర్పడిందన్నారు. జిల్లాలో 120 మందిని ఉత్కల వలంటీర్లుగా నియమించామని, 1 నుంచి 10వ తరగతి వరకు ఒడియా విద్యార్థుల కు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. గోపబంధిదాస్, మధుసూదన్ దాస్, కృష్ణచంద్ర గజ పతి, నీలకంఠ దాస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు రామరాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పి.రామరాజు, సోభారాణి పాత్రాని, పి.లిన్న, ప్రీతి పాడి, సుభాష్ ప్రధాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న శాంతమ్మ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో ఏపీ బిషప్ ఎ.బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్స్ ఆనంద్, అజయ్ కుమార్, డైరెక్టర్ బర్డన్, అబ్రహం, శశిభూషణ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే.. వైఎస్సార్‌సీపీ అజెండా

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి అపూర్వ ఆదరణ



సారవకోట: అన్నుపురంలో మేం సిద్ధం అంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, గ్రామస్తులు

సారవకోట: వైఎస్సార్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి మేలు చేశామని, మరలా రానున్న ఎన్నికల్లో గెలిపించాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రజలను కోరారు. మండలంలోని అన్నుపురం, వాబ, పురుషోత్తుకర్ర, చిన్నగుజ్జువాడ, ముంజువానిపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రతి నెలా 1వ తేదీన వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందించే వారని, చంద్రబాబు, కూటమి నాయకులు వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీని అడ్డుకున్నారని ఆరోపించారు. వీటిని ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ధర్మాన రామలింగం నాయు డు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్‌లు కొండాల బాబూరాబు, బాడాన కృష్ణారావు, ఇసై షణ్ముఖరావు, సాధు సతీష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం..

పాతపట్నం: ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని తెలుకలవీధి, తుంబుసుపేట, కుమ్మరివీధి, రెల్లివీధి, మాదిగవీధిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి, పార్టీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీటీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, కార్యదర్శి జి.రాము, ఆలయ చైర్మన్‌లు ఈశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ఆస్పత్రి డైరెక్టర్ వరదరాజులు, ఎస్ఎంఎస్ డైరెక్టర్ వై.వెంకటరమణ, ఎంపీటీలు కె.యరకయ్య, పి.రేణుక, వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు శిర్ల జోగారావు, పనుకు మోహన్, సి.హెచ్.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు పట్టం కట్టండి..

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ ప్రజలను కోరారు. కొత్తూరులోని రాజ, రజక, పెద్ద, నీలగిరి, సారపల్లి, బోర, చోడవరపు, అమ్మవారి వీధుల్లోనూ, కొత్తపేట కాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజదాస్, మాజీ ఎంపీటీసీ కుంచాల నూకరాజు, ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, అతగముడి నాగేశ్వరరావు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు కర్నేన రమణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు ఎల్.తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి బూర్ల శ్రీనివాసరావు, కలమట రమేష్‌బాబు, సర్పంచ్‌లు వై.ధర్మారావు, నాగేంద్ర, సాధుబాబు, వైకుంఠరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



జలుమూరు: టెక్కలిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య



కొత్తూరు: రాజ వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓంశ్రీకృష్ణ

చంద్రబాబుకు బుద్ధి చెప్పండి

జలుమూరు: పేదల పొట్టకొట్టిన చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో తగినబుద్ధి చెప్పాలని బీసీ జోనల్ ఇన్‌చార్జ్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. టెక్కలిపాడు, గొల్లపేట, బసివాడ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పింఛన్లపై ఆధారపడి లక్షల మంది బతుకుతున్నారని, పేదలంటే గిట్టని చంద్రబాబు వాటిని నిలుపుదల చేసి దుర్మార్గమైన కుట్రకు తెరతీశాడన్నారు. పేదలందరూ ఓటుతో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రమణి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, మండల సలహాదారుడు పైడి విఠలరావు, స్థానిక సర్పంచ్‌లు ధర్మాన నీలవేణి, బుద్ధల శ్రీనివాసరావు, ఎంపీటీసీ బండి ఎర్రన్న, పార్టీ నాయకులు ధర్మాన బువాజీ, బగ్గు గౌతమ్, మూకళ్ల సత్యం, జుత్తు నేతాజీ, ధర్మాన జగన్, బుక్కా లక్ష్మణరావు, కరవంజ కూర్మారావు, ధర్మాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల జీవితాల్లో మార్పు..

హిరమండలం: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌హన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని, అప్పుడే పేద ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్ అన్నారు. మండలంలోని గులుమూరులో సోమవారం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని కోరారు. సీఎం జగన్ చేపట్టిన నవరత్నాల పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, పార్టీ నాయకులు వంగపల్లి చిన్నారావు, కె.శ్రీదేవి, వి.సింహాచలం, అల్లు కృష్ణారావు, బి.మురళి, ఎందవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హిరమండలం: గులుమూరులో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి శ్రావణ్, నాయకులు



పాతపట్నం: తెలుకలవీధిలో మహిళలకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: చిరంజీవినాగ్‌కు తిలకం దిద్దుతున్న మహిళ

పేదల పక్షపాతి సీఎం జగన్

బూర్జ: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలోని డొంకలపర్త గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యేగా తమ్మినేని సీతారాంను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల కన్వీనర్ల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, స్థానిక సర్పంచ్ వావిలపల్లి ప్రభావతి, పార్టీ సీనియర్ నాయకులు వావిలపల్లి మురళీకృష్ణ, బొడ్డేపల్లి నాగరాజు, మామిడి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి

మెళియాపుట్టి: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని మండలంలోని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని సుందరాడ గ్రామ సచివాలయం పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించి సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పార్టీ నాయకులు ఉదయ్‌కుమార్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కరణం శశిభూషణం, కో ఆప్షన్ సభ్యుడు భాస్కరరావు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన అన్ని వర్గాల వారికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలుద్దామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. ధనుకువాడలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతి లక్ష్మీ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, పార్టీ నాయకులు కింతలి చిరంజీవి, లోచర్ల మల్లేశ్వరరావు, లుకలాపు సుధీర్, తొత్తడి మురళీకృష్ణ, పొన్నాన రమణ, ముగడ దివాకర్, కెల్ల గణపతి, కొల్ల రాము, యారబాటి గణపతి, శివ్వాల సన్ముఖరావు, రెడ్డి సీతారాం, ముగడ జనార్దన, టి.శోభన్ బాబు, ఈగల చిన్నారావు, ఎర్ర జనార్దన, మెండ అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.



ధనుకువాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మళ్లీ సీఎంగా జగనన్నను ఆశీర్వదించండి

పాతపట్నం: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని, మళ్లీ సీఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి శ్రావణ్ అన్నారు. మండలంలోని గంగువాడ, తెంబూరు గ్రామాల్లో సోమవారం గుడ్ మార్నింగ్ కార్యాక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ డైరెక్టర్ పడాల రంజిత్, సర్పంచ్ బెనియా వెంకటరమణ, వైస్ సర్పంచ్ ఈశ్వరరావు, పార్టీ నాయకులు పి.శ్రీనివాసరావు, అన్నారావు, ఢిల్లేశ్వరరావు, శ్రీధర్, తరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాతపట్నం: గంగువాడలో మాట్లాడుతున్న రెడ్డి శ్రావణ్



మోళియాపుట్టి: సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెంకటరావు మృతి పార్టీకి తీరనిలోటు



చింతాడ వెంకటరావు (ఫైల్)

పోలాకి: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతాడ వెంకటరావు మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం ఉదయం వెంకటరావు స్వగ్రామం ప్రకాశరావుపేటలో జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వెంకటరావు భౌతికకాయానికి నివాళులర్పించారు. గతంలో క్లిష్ట రాజకీయ పరిస్థితులు, అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెంకటరావు నిలబడిన తీరును ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వెంకటరావు కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. డీసీసీబీ చైర్మ న్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, ప్రముఖ వైద్యులు దుంపల హరిప్రసాద్, బలగ మురళి, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నాయకులు రెంటికోట త్రినాథరావు, బెండి శ్రీనివాసరావు, చింతు రాఘవరావు తదితరులు ఉన్నారు.



వెంకటరావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

చలివేంద్రం ప్రారంభం

కొత్తూరు: మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కొత్తూరు, కల్లెమ్మ గ్రామ పంచాయతీలు ఉమ్మడిగా సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశాయి. ఎంపీడీఓ త్రివిక్రమరావు, తహసీల్దార్ ప్రసాదరావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు కొత్తూరు పంచాయతీ కార్యదర్శి జానకి స్వరూపణి, వీఆర్వో రాములు తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

సారవకోట: మండల కేంద్రానికి శివారునున్న కూర్మనాథపురం పంచాయతీ మర్రిపాడు పోలింగ్ కేంద్రాన్ని ఎస్ఐ అప్పారావు సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిసరాలను పరిశీలించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఈ పోలింగ్ కేంద్రం సందర్శించి నివేదిక అందించాలని సూచించడంతో ఎస్ఐ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

ఫ్లాగ్ మార్చ్



సుసరాంలో ప్రత్యేక బలగాల ఫ్లాగ్ మార్చ్

పోలాకి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సుసరాం, గంగివలస గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు సోమవారం మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. నరసన్నపేట సీఐ ప్రసాదరావు, పోలాకి ఎస్ఐ సత్యనారాయణ సమక్షంలో గ్రామాల్లో కవాత్ చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు హెచ్చరికగా ప్రజలు ఘర్షణలు పడకుండా ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికలకు విఘాతం కల్పించినా, ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేవారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కొత్తూరు: మండలంలోని కడుము పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు సోమవారం పరిశీలించారు. వేతనదారులు సమయపాలన పాటించాలన్నారు. నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. మస్తర్లను సక్రమంగా వేయాలని మేట్లుకు సూచించారు. పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు.

నవోదయకు ఎంపిక

పొందూరు: మండలంలోని బురిడికంచరాం గ్రామానికి చెందిన గండి నిహాల్ వెన్నెలవలస నవోదయ పాఠశాలకు ఎంపికైయ్యాడు. ఆరో తరగతిలో ప్రవేశించేందుకు అర్హత సాధించాడు. కల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. విద్యార్థి ఎంపిక పట్ల తల్లిండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జలుమూరు: లింగాలవలస పంచాయతీ పరిధి హరికృష్ణమ్మపేటకు చెందిన బొడ్డేపల్లి సోనాక్షి నవోదయ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఎంపికైంది. సోనాక్షికి తల్లిదండ్రులు కృష్ణ, మాధవి, ఉపాధ్యాయుడు గానుగల రాంబాబు అభినందించారు.

ముగ్గురు ఎంపిక

మెళియాపుట్టి: మండలంలోని చాపర -1 పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు బి.యువరాజు, బి.నందిని, కె.ప్రవస్థి 6వ తరగతికి నవోదయలో అర్హత సాధించారు. విద్యార్థులను ఎంఈఓ దేవేంద్రరావు, ఎంఈఓ-2 పద్మనాభం, హెచ్ఎంలు గణపతిరావు, కుమారస్వామి, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.



మెళియాపుట్టి: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు





పొందూరు: గండి నిహాల్ జలుమూరు: సోనాక్షి

వడదెబ్బపై అప్రమత్తం

నరసన్నపేట: రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరగనుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసన్నపేట ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ పి.కనకారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడక్కడ చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సబ్‌సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఉపాధి వేతనదారులు ఉదయం 7 నుంచి 10 గంటలలోపు, సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు పనులు చేయాలన్నారు. వైద్యాధికారి సుజాత, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నీ ఓటు–నీ భవిష్యత్‌పై అవగాహన



ఎల్.ఎన్.పేట: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్ఐ గవరయ్య, మిత్రో

సరుబుజ్జిలి: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని వెలుగు సీసీ కూన రోజాలత పిలుపునిచ్చారు. మండలంలోని పెద వెంకటాపురంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నీ ఓటు–నీ భవిష్యత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. మహిళలు పాల్గొన్నారు.

అక్కివలసలో..

సారవకోట: మండలంలోని గుమ్మపాడు పంచాయతీ అక్కివలస గ్రామంలో ఓటు హక్కుపై సోమవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వయం శక్తి సంఘాల సభ్యులు, ఏపీఎం గోవిందరాజులు, పలువురు సీఎఫ్‌లు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సుపేటలో

ఎల్.ఎన్.పేట: ప్రతి ఒక్కరూ ఓటు విలువను గుర్తించి, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్ఐ గవరయ్య పిలుపునిచ్చారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో జగన్నాథస్వామి ఆలయం వద్ద ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామస్తులతో ఓటు విలువపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.కె.మిత్రో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పాతపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీఎం ఎం.మనోరత్నం అన్నారు. మండలంలోని రొమదల, రొంపివలస గ్రామాల్లో స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై సోమవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. 18 ఏళ్లు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలతో కలిసి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. సీసీఎస్‌లు, కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళలు పాల్గొన్నారు.



పాతపట్నం: రొమదలలో మానవహారంగా ఏర్పడిన మహిళలు



సారవకోట: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెలుగు సిబ్బంది, మహిళలు



సరుబుజ్జిలి: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెలుగు సీసీ రోజాలత